ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 36.2, కనిష్ఠం 24.5




ఖేల్ ఇండియా ఆర్చరీ పోటీల్లో దోమకొండ క్రీడాకారిణి ప్రతిభ

దోమకొండ, మార్చి 24: చెన్నై నగరంలో నిర్వహించిన ఖేల్ ఇండియా ఎన్టీపీసీ సౌత్ జోనల్ ఓపెన్ ఆర్చరీ టోర్నమెంట్‌లో దోమకొండ గడికోట ఆర్చరీ క్రీడాకారిణి కదిరే సింధూజ ప్రతిభ చూపినట్లు కోచ్ ప్రతాప్ దాస్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ చెన్నై నగరంలో ఈ నెల 23, 24న జరిగిన ఖేల్ ఇండియా ఎన్టీపీసీ సౌత్ జోనల్ ఓపెన్ ఆర్చరీ టోర్నమెంట్‌లో సింధూజ బ్రౌంజ్ మెడల్‌తో పాటుగా, రూ.10వేల నగదు ప్రైజ్ గెలిచినట్లు తెలిపారు. ఈ మేరకు సింధూజను ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కామినేని అనిల్ కుమార్ తదితరులు అభినందించారు.



లోక్‌సభ ఎన్నికలకు.. సన్నాహాలు!

కామారెడ్డి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే వెలువడడంతో జిల్లాలో అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జిల్లా యంత్రాంగం లోక్‌సభ ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన అనుభవాల ఆధారంగా త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలను మరింత పకడ్బందీగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించే దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఓటర్ల తుది జాబితా ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్నికల నిర్వహణలో ఎంతో ముఖ్యమైన ఈవీఎంల ఫస్ట్‌లెవల్ చెకప్ పూర్తి చేశారు. రాజకీయ



పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి ఈవీఎంల పనితీరు సక్రమంగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఎన్నికల్లో ఉపయోగించేందుకు వీలుగా ఈవీఎంలను పటిష్టమైన భద్రత మధ్య గోడౌన్‌లో భద్రపరిచారు. మరోవైపు జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. మొత్తం 913 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. అదేవిధంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఇప్పటికే కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. ఆయా ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో సరిహద్దు ప్రాంతాల్లోని అంతరాష్ట్ర జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిఘాను పటిష్టం చేశారు.

- షెడ్యూల్, నామినేషన్‌లు, పోలింగ్ ఏర్పాట్లలో అధికారులు
- జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు
- మొత్తం ఓట్లు 16,33,075
- జిల్లా పరిధిలో మొత్తం 913 పోలింగ్ కేంద్రాలు
- ఇప్పటికే జిల్లాకు చేరిన కేంద్ర బలగాలు
- సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు

లోక్‌సభ పరిధిలో 16,33,075 ఓట్లు

జహీరాబాద్ లోక్‌సభ పరిధిలోకి కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, ఆంథోల్, నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 16,33,075 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులవి 7,97,700లు ఓట్లు ఉండగా, మహిళలవి 8,33,951, థర్డ్ జండర్‌వి 63 ఓట్లు ఉన్నాయి. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,54,444 ఓట్లు ఉండగా పురుషులవి 1,22,264, మహిళలవి 1,32,014 ఓట్లు, థర్డ్ జండర్‌వి 20 ఓట్లు, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,22,698 ఓట్లు ఉండగా పురుషులవి 1,06,387, మహిళలవి 1,15,355 ఓట్లు, థర్డ్ జండర్‌వి 2 ఓట్లు, జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,02,079 ఓట్లు ఉండగా పురుషులవి 99,118, మహిళలవి 1,02,814 ఓట్లు, థర్డ్ జండర్‌వి 9 ఓట్లు, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 1,95,694 ఓట్లు ఉండగా పురుషులవి 93,266, మహిళలవి 1,02,415 ఓట్లు, థర్డ్ జండర్‌వి 13 ఓట్లు ఉన్నాయి. జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,73,071 ఓట్లు ఉండగా పురుషులవి 1,36,574, మహిళలవి 1,36,391 ఓట్లు, థర్డ్ జండర్‌వి 2 ఓట్లు, ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,49,451 ఓట్లు ఉండగా పురుషులవి 1,22,031, మహిళలవి 1,27,364 ఓట్లు, థర్డ్ జండర్‌వి 8 ఓట్లు, నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,35,678 ఓట్లు ఉండగా పురుషులవి 1,18,064, మహిళలవి 1,17,498 ఓట్లు, థర్డ్ జండర్‌వి 9 ఓట్లు ఉన్నాయి.

పోలింగ్ కేంద్రాల గుర్తింపు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటింగ్ సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా అయిన పోలింగ్ కేంద్రాలపై అధికారులు దృష్టి సారించారు. రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్, ఎస్పీలు తక్కువ పోలింగ్ శాతమైన కేంద్రాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. లోక్‌సభ పరిధిలోని కామారెడ్డి జిల్లాలో గల నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 913 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయనున్నారు. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 266, ఎల్లారెడ్డి 270, జుక్కల్‌లో 255, బాన్సువాడ నియోజకవర్గంలో 122 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ఏఏ వసతులు ఉన్నాయో నమోదు చేసుకుంటున్నారు. తాగు నీరు, విద్యుత్ సౌకర్యం, వెలుతురు, ర్యాంపులు, మరుగుదొడ్ల లాంటి వాటిపై ఆరా తీస్తున్నారు.

ఓటింగ్ శాతం పెరిగేలా..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ శాతం నమోదైన పోలింగ్ కేంద్రాలపైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు చేపడుతున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు వీలుగా వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు. ఎలక్ట్రోల్, లిట్రసీ క్లబ్‌ల ద్వారా సోషల్ మీడియా ద్వారా కళాశాలలోని యువ ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు.

కుటుంబమంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం

అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికలకు ఓట్ల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల సంఖ్య పెంచే విషయాన్ని ఎన్నికల విభాగం పరిశీలిస్తోంది. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలు జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయి. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తే ఓటింగ్ శాతం పెరుగుతుందని భావించి కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఒకే కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు వినియోగించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. జిల్లాలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు అంశంపై క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగుతుంది. అవసరమైన చోట అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఎక్కువ దూరం వెళ్లి ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో ఓటర్ల ఇంటి నుంచి కిలో మీటర్ దూరంలోపే పోలింగ్ కేంద్రం ఉండేలా కసరత్తు చేస్తున్నారు. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో 1500ల వరకు మాత్రమే ఓటర్లు ఉండనున్నారు. ఒక పోలింగ్ కేంద్రంలో అంతకంటే ఎక్కువ మంది ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు.

భక్తిశ్రద్ధలతో కామదహనం



మద్నూర్‌లో కామదహనం నిర్వహిస్తున్న గ్రామస్థులు

మద్నూర్, మార్చి 24 : జిల్లా ప్రజలు ఆదివారం రాత్రి భక్తి శ్రద్ధలతో కామదహనం నిర్వహించారు. నీటితో నిండిన బిందెలతో మహిళలు కాముడికి నీళ్లు పోసి భక్తి శ్రద్ధలతో కామదహనం నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకుని రంగులు చల్లుకునే ఒక రోజు ముందు రాత్రి కామదహనం జరుపడం ఆనవాయితీ. కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి తదితర ప్రాంతాల్లో కామదహనం నిర్వహించారు. మద్నూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్, ఎల్లమ్మగల్లి, తులావార్ గల్లీలతో పాటు ఆయా కాలనీల్లో కామదహనం చేశారు. ఆనవాయితీగా వస్తున్న కామదహనం కోసం పిడకలు, కట్టెలు పోగు చేసి కుప్పగా పోస్తారు. పౌర్ణమి రోజు అర్ధరాత్రి ఆ కుప్పకు మహిళలు పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించి మంట పెట్టారు. మానవులు ఇంద్రియాలను నియంత్రించడానికే కామునికి దహనం చేస్తారని నీతి బోధిస్తోంది. అందుకే గ్రామంలో పెద్దలు, పిల్లలు కామునికి పూజించి, కామ దహనం తర్వాత మిగిలిన బూడిదను తీసుకెళ్లి తమలో ఉన్న అహంకారం కాముని లాగా కాల్చి వేసి మానవ జన్మ సార్థకం చేసుకున్నారు. కామ దహనం అయిన తెల్లారి రంగుల ఆట ఆడుకోవడం జరుగుతుంది. గతంలో రంగులను వసంత రుతువులలో చెట్లు చిగురించే వాటి ద్వారా తయారు చేసి రంగులు చల్లుకునే వారు. ఇప్పట్లో రసాయనాలతో తయారైన రంగులను వాడి ఆరోగ్యానికి హానీ చేసుకుంటున్నారు.

కొబ్బరి పేర్లు - శక్కర పేర్లు ఈ పండుగ ప్రత్యేకం

హోలీ పండుగలో ముఖ్యమైనవి కొబ్బరి పేర్లు, శక్కర పేర్లు. తమ ఆడ పడుచులకు హోలీ పండుగ నుంచి ఉగాది పండుగ వరకు కొబ్బరితో తయారు చేసిన పేర్లు - శక్కర పేర్లు అంద చేస్తుంటారు. హోలీ పండుగ రోజు బోనాలకు ఈ పేర్లు వేసి వాటిని తమ పిల్లలకు వేస్తుంటారు. ఈ ఆచారం మహారాష్ట్ర సరిహద్దు మండలాలైన మద్నూర్, బిచ్కుంద, జుక్కల్ మండలాల్లో అధికంగా ఉంటుంది. తమ ఆడ పడుచులకు నాగ పంచమికి బట్టలు, రక్ష బంధన్‌కు కానుకలు ఇస్తున్న విధంగానే హోలీ పండుగకు కొబ్బరి పేర్లు, శక్కర పేర్లు ఇచ్చి దీవెనలు తీసుకుంటారు.



రంజాన్ వేళలు

సోమవారం	మంగళవారం
ఇఫ్తార్	సహర్
సా.6.34	ఉ.4.54

ఇతరుల పట్ల మీకున్న ద్వేషానికి లోనై మీరు న్యాయాన్ని త్యజించకండి. న్యాయం చేయండి అది దైవభీతికి సమీపమైనది.

విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కామారెడ్డి రూరల్, మార్చి 24: రైతును రాజు చేయడమే తమ ధ్యేయం అంటూ ఊపదంపుడు ప్రసంగాలు చేసే రాజకీయ నాయకులు వారికి కష్టం వస్తే మాత్రం అప్పటికప్పుడు పర్యటనలు చేస్తున్నారే తప్ప వారికి అందించాల్సిన సాయం మాత్రం అందించలేకపోతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే శనివారం లింగాయిపల్లిలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో వాటిని తిరిగి పాతడానికి అలసత్వం వహించడంతో ఏమి చేయలేని పరిస్థితుల్లో ఓ రైతు జనరేటర్ తీసుకువచ్చి నీటిని అందిస్తుండడంతో 'ఆంధ్రజ్యోతి' 'అన్నదాతలకు అకాల కష్టాలు' పేరుతో కథనం ప్రచురితం చేయడంతో వెంటనే విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ఆదివారం లింగాయిపల్లిలో పడిపోయిన విద్యుత్ స్తంభాల మరమ్మతులు చేపట్టారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కేవలం ప్రసంగాలకు మాత్రమే పరిమితమయ్యే రాజకీయ నాయకుల కంటే రైతుల కష్టాలను కండ్లకు కట్టినట్లు 'ఆంధ్రజ్యోతి' చూపడంతో తమ పంటలకు విద్యుత్ సమస్య లేకుండా పోతుందని హర్షం వ్యక్తం చేశారు.



లింగాయిపల్లిలో మరమ్మతు పనులు చేస్తున్న సిబ్బంది

భానుడి భగ భగ



కామారెడ్డి టౌన్, మార్చి 24: నడి వేసవి మొదలవ్వక ముందే భానుడు భగభగ మంటున్నాడు. ఉదయం 10 గంటల వరకే ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం 36 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మార్చిలోనే ఎండలు తీవ్రంగా ఉండడంతో ఇక ఏప్రిల్, మే నెలలో ఏ మేర తీవ్రత ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అత్యవసర సమయం ఉంటే గాని ప్రజలు బయటకు రావడానికి భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో ఎప్పుడు రద్దీగా ఉండే ప్రధాన రహదారులు అయిన కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, సిరిసిల్లా రోడ్డు, నిజాంసాగర్ రోడ్డు, సుభాష్‌రోడ్డు లాంటి తదితర ప్రాంతాలు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఏదైన పని మీద బయటకు వచ్చిన ప్రజలు గొడుగు, టోపి, తెల్లని గుడ్డ సహాయంతోనే వస్తున్నారు. వీధి వ్యాపారులు గొడుగు సహాయంతో, చెట్ల కింద సేదతీరుతూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇక ఇంటి వద్ద ఉండే మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు కూలర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో మార్కెట్‌లో కూలర్లకు డిమాండ్ పెరిగింది. ఎండ తీవ్రత పెరుగుతుండడంతో పలు పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనంటూ లేదంటే వడదెబ్బ తగిలే అవకాశాలు ఉంటాయంటున్నారు వైద్య నిపుణులు.

వాతావరణంలో మార్పులు

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలు ఉక్కబోతతో అల్లాడుతున్నారు. వారం క్రితం వరకు పగటివేళ ఎండకాసినా.. రాత్రి సమయంలో మాత్రం చలి గాలులు వీచాయి. దీంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. అయితే ప్రస్తుతం వాతావరణంలో మార్పు వచ్చింది. ఎండలు దంచి కొడుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు దాహంతో ఇబ్బంది పడుతున్నారు. మండుటెండలు మొదలవడంతో నిరాశ్రయులు, కార్మికులు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ట్రాఫిక్ పోలీసులు నానా యాతన పడుతున్నారు. వీరి కోసం పలు స్వచ్ఛంద సంస్థలు చలి వేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో వడగాలులు కూడా వీచే అవకాశాలున్నాయంటూ వాతావరణశాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

ప్రస్తుతం గత పది రోజుల నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమైయ్యాయి. పాఠశాల నుంచి వచ్చిన చిన్నారులు ఎండలో ఎక్కువగా ఆడుతుంటారు. ప్రస్తుతం సూర్యుడి కురుపిస్తున్న నిప్పుల నుంచి చిన్నారులను రక్షించడంతో పాటు వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో ఎక్కువగా చిన్నారులు డీహైడ్రేషన్‌కు గురిఅయి శరీరంలోని సోడియం, పొటాషియం, ఫ్లోరైడ్ లవణాలను కోల్పోతుంటారు. ఈ లవణాలు తగ్గకుండా ఉండడానికి పండ్ల రసాలు, మజ్జిగ లాంటివి తాగించాలి. బయట తయారుచేసే వాటి కంటే ఇంట్లో తయారు చేసేవాటికే ప్రాధాన్యం ఎక్కువగా ఇవ్వాలి. పిల్లలు ఎండలో ఆడుకునే సమయంలో వడదెబ్బకు గురవుతుంటారు కాబట్టి వారిని సాధ్యమైనంత వరకు నీడలో ఆడుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వేడికి చమట బయటకు వచ్చి చర్మవ్యాధులు చెమట పొక్కులు, ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు పేర్కొంటున్నారు.

- రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 10 గంటలకే తీవ్రమవుతున్న ఎండలు
- ఎండ తీవ్రతతో నిర్మానుష్యంగా మారుతున్న ప్రధాన రహదారులు



కామారెడ్డిలో ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారిన రోడ్డు

నియమ, నిష్ఠల మధ్య కొనసాగుతున్న రంజాన్ ఉపవాస దీక్షలు

కమ్మర్‌పల్లి, మార్చి 24: ముస్లింల పవిత్రమాసం రంజాన్ మాసంలో చేపట్టే ఉపవాస దీక్షలు నియమ, నిష్ఠల మధ్య కొనసాగుతున్నాయి. ఈ నెల12 నుంచి ప్రారంభమయిన ఈ ఉపవాసదీక్షలు ఏప్రిల్ 10 రాత్రికి ముగుస్తాయి. షవ్వాల్ మాసం చంద్ర దర్శనంతో ఏప్రిల్ 11న ముస్లింలు రంజాన్(ఈద్-ఉల్-ఫితర్) పర్వదినాన్ని జరుపుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. ఈ మాసంలోనే దివ్యఖుర్‌ఆన్(ముస్లింల పవిత్రగ్రంథం)దివినుంచి భువికి పంపడిందిగా విశ్వసిస్తూ.. అత్యంత పవిత్రరాత్రిగా కొలిచే షబ్-ఏ ఖద్ర్ (జాగరణ రాత్రి)ను అత్యంత భక్తిశ్రద్ధలతో దైవారాధనలో గడుపుతారు. రంజాన్ ప్రారంభంలో మొదలు పెట్టిన తరావి నమాజ్‌లో దివ్యఖురాన్ పఠనం షబ్-ఏ-ఖద్ర్ రాత్రి నమాజుతో ముగిసింది. రంజాన్ మాసంలో అన్నిరాత్రులకన్న ఈ రాత్రిని శుభాలరాత్రిగా పరిగణిస్తారు. రంజాన్ మాసం అరంభంనుండి చిన్నపెద్దల నమాజులతో మసీదులు, ముస్లింల ఇళ్ల దైవారాధనలతో కలకలలాడుతాయి. రంజాన్ మాసంలో ముస్లింలు పరస్పర ఇఫ్తార్ విందులలో పాల్గొంటున్నారు. కాగా ఎన్నికల కోడ్ అమలు ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఇఫ్తార్ విందు ఈ సారి లేనట్టుగానే కనిపిస్తుంది. ఈ దఫా ఎండలు దంచి కొట్టడంతో కొంత మేర ఇబ్బందులు తప్పడం లేదు. అయినా దీక్షాపరులు దైవారాధనలో ఉత్సాహంగా ఈ ఉపవాసదీక్షల్లో పాల్గొనడం గమనార్హం.



రంజాన్ ఉపవాస దీక్షల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

మరణ మృదంగానికి ఆరేళ్లు

● రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆటో ప్రమాదం ● మృతుల కుటుంబాల్లో నేటికి తీరని విషాదం ● నేటికి రోడ్డు పక్కన బావులపై కంటి తుడుపు చర్య



మెండోర, బుస్సాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పక్కన ఉన్న అతి ప్రమాదకర బావి ఇదే..



కోడిచర్ల, మెండోర గ్రామాల మధ్య రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావి ఇదే..

మెండోర, మార్చి24: అత్తగారంటి నుంచి తల్లి గారింటికి వస్తున్న పిల్లలతో ఓ మహిళ, తన కూతురుని అత్తగారింటి నుంచి తల్లిగారింటికి తీసు కొస్తున్న ఓ తల్లి, బంధువులను మాట్లాడియ్యడానికి వస్తున్న మరికొందరు, పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనేందుకు మరికొందరు తమ గ్రామాలకు వస్తుండగా మృత్యురూపంలో వచ్చిన ఆటోని ఎక్కి తమ విలువైన ప్రాణాలను బలిగొన్న రోడ్డు పక్కన బావి విషాద ఘటన 11మంది దుర్మారణం పాలయ్యారు. నేటికి ఈ ఘటనను మండల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.

> "కాసేపట్లో ఇంటికి చేరుతామన్న ఆనందలో చిన్నారులు,తల్లి, అత్త గారింటిలో అలసట చెందిన కూతురిని ప్రేమతో తీసుకోస్తున్న తల్లి, పుట్టిరోజు వేడుకల్లో అనంద డోలికల్లో ఊగలన్న చిన్నారుల ఆత్రూత, బంధువులను మాట్లాడడానికి వెళ్లాల్సిన పెద్దలు, తమ తమ ఆలోచనలతో నిండైన హృదయంతో ఊరికి వస్తుంటే ఆటో రూపంలో మృత్యుఒడిలో చేరిన విషాదం.. మరువలేక పోతున్న జనం"

● నేటికి ఆటో ప్రమాద కుటుంబాల్లో విషాదచాయలు

2018మార్చి 25వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ముప్కాల్ మండల కేంద్రం నుంచి 22మంది ప్రయాణికులతో (చిన్న పిల్లలతో సహ) ఆటో మెండోర వైపు వస్తోంది. రెండు నిమిషాలు అయితే ఆటో మెండోర మండల కేంద్రానికి చేరుకుంటుంది. కానీ మృత్యు అనే రూపం డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఆటో వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. దీంతో ఆటోలో ఉన్న 11మంది ప్రాణాలతో బయటపడ్డారు. 11మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఆరేండ్లు అవుతున్న కానీ ఇప్పటి వరకు ఇదే మెండోర మండలంలో రోడ్డు పక్కన ప్రమాదకర బావులు చాలా ఉన్నాయి. పురాతన వ్యవసాయ బావులు రోడ్డు పక్కన ఉండడంతో ప్రయాణికుల పాలిట శాపంలా మారింది. రాష్ట్రంలో తరచుగా ఎక్కడో ఒక చోట బావిలో వాహనాలు పడుతున్న ఘటనలు నిత్యం చోటు చేసుకునే ఉంటున్నాయి. ప్రమాదం జరిగిన వారం రోజుల క్రితం హడావిడి చేస్తున్న అధికారిక యంత్రాంగం తర్వాత అటు వైపు చూడకపోవడంతో మృత్యు కుహరాలుగా మిగిలిపోతున్నాయి. రోడ్డు పక్కన బావులను లెక్కలు తీసి మరి తెలుసుకున్న అధికారిక యంత్రాంగం వాటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు వాపోతున్నారు.

● 11మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయిన కానీ..

మెండోర శివారులో 2018మార్చి 25వ తేదీన రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో డ్రైవర్ నిర్లక్ష్యంతో 11మంది ప్రాణాలు గాల్లో కలిసిపో యాయి. 11మంది ప్రాణాలు పోయిన తర్వాత అధికార యంత్రాంగం వా రం రోజుల పాటు మెండోర, ముప్కాల్ దారి గుండా రోడ్డు పక్కన ఉన్న ప్రమాదకరబావులను గుర్తించి హెచ్చరిక బోర్డులతో పాటు ఇనుప డ్రిల్లింగ్ లను ఏర్పాటు చేసింది. ముప్కాల్ శివారులో లక్ష్మీకాలువ వంతెన వద్దకు రాగానే ప్రయాణికులు జంకుతునే ఉన్నారు. అక్కడ రెండు వైపుల ఇనుప కంచెలు లేక వాహనదారులు ప్రాణాలు ఆర చేతిలో పెట్టుకొని ప్రయాణి స్తున్నారు.

● మెండోర, బుస్సాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పక్కన ప్రమాదకర బావులు

మెండోర శివారులో వ్యవసాయ బావిలో ఆటో బోల్తా పడిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రంగం రెండు గ్రామాల మధ్య ఉన్న ప్రమాదకర బావులను గుర్తించారు. కానీ ఇప్పటి వరకు రక్షణ చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని వాహనదారులు అంటున్నారు. ప్మరాదం జరిగిన దారి గుండా ప్రయాణం చేయాలంటే వాహనదారులు జరిగిన సంఘటనను గుర్తు చేసుకొని జంకుతున్నారు. అటు నుంచి ప్రయాణం చేయకుండా మెండోర, బుస్సాపూర్ దారిగుండా ప్రయాణం చేస్తున్నారు. కానీ మళ్ళీ రోడ్డు పక్కనే ఉన్న బావులను చూసి జంకుతున్నారు. ఎప్పుడు ఏ మృత్యురూపంలో ఎటువంటి ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయపడుతున్నారు. బుస్సాపూర్ వద్ద రోడ్డుకు మిటర్ దూరంలో అతి ప్రమాదకరమైన బావి ఉన్న కానీ ఇప్పటి వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కోడిచర్ల, మెండోర గ్రామాల మధ్య అతి ప్రమాదకర బావి ఉన్నాయి. ఈ దారి గుండా నిత్యం ప్రైవేటు పాఠశాలల, ఆర్టీసీ బస్సులలో ప్రజలు ప్రయాణాలు సాగిస్తూ ఉన్నారు. ప్రమాదకర బావుల మధ్యన ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు. విద్యార్థులు, ప్రజలు ఇప్పటికైనా అధికారులు స్పందించి అధికార యంత్రంగం చర్యలు తీసుకొని ఇనుప కంచెలు ఏర్పాటు చేసి అతిప్రమాదకర బావులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

టీయూ అభివృద్ధికి కృషిచేస్తా : ఇన్‌చార్జి వీసీ

● విద్యార్థుల వివరాలు తెలుసుకున్న ఇన్‌చార్జి వీసీ



సైన్స్ భవన నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి వీసీ

డిచ్‌పల్లి, మార్చి 24:నిజామాబాద్ జిల్లా తెలంగాణ విశ్వవిద్యాలయంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఇందుకోసం విద్యార్థులు, అధికారులు చేయూతనందించాలని యూనివర్సిటీ సమస్యల పరిష్కారానికి తాను ప్రత్యేక శ్రద్ధతో కృషి చేసేందుకు చొరవ చూపుతానని తెలంగాణ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సిలర్ బుర్ర వెంకటేశం అన్నారు. ఆదివారం తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శించగా రిజిస్ట్రార్ యాదగిరి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడుతూ బాలికల హాస్టల్ నూతన భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటికే 7 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇట్టి పనులను ఎన్నికల అనంతరం ప్రారంభిస్తామన్నారు. విశ్వవిద్యాలయంలో బాలికల హాస్టల్ కొరతపై విద్యార్థులు, అధికారులు తనకు వివరించారని మొదటి ప్రాధాన్యతగా తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అంబులెన్స్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ప్లేస్‌మెంట్‌లు జరిగే విధంగా తప్పక కృషి చేస్తానని విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. సైన్స్ భవనం నిర్మాణంపై 10వేల మంది పట్టే విధంగా ఆడిటోరియాన్ని నిర్మించాలని ఇందుకు కావాల్సిన ప్రతిపాధనలు తనకు పంపాలని రిజిస్ట్రార్ యాదగిరితో పాటు ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. 2014 బ్యాచ్ ప్రొఫెసర్లు ఇంచార్జి వీసీని కలువగా పదోన్నతుల విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో వార్షికోత్సవ సంబరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు శ్రీశైలం ఇంచార్జి వీసీకి వినతిపత్రం అందించగా ఆయన సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా విద్యార్థులకు సెంట్రల్ లైబ్రెరీకి కావాల్సిన ఉద్యోగ అవకాశాల పుస్తకాలను కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఇందుకు సంబంధించిన వివరాలను కూడా తనకు తెలపాలని అధికారులను ఆదేశించారు.

● ఆందోళనతో సమస్యలు పరిష్కారం కాదు

తెలంగాణ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన ద్వారా ఎలాంటి సమస్యలు పరిష్కారం కావని ఇప్పటి వరకు 47 పోస్టులు సాంక్షన్ కాగా 275 పోస్టులు రెగ్యులర్ కావాల్సి ఉందని ఓయూలో కూడా 35 సంవత్సరాలుగా ఎంతో మంది ఉద్యోగులు కాంట్రాక్టు పద్దతిపై పనిచేస్తున్నారని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన విరమించి అధికారులకు సహకరించే విధంగా పనిచేయాలన్నారు. ఇట్టి విషయంలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని జూన్ వరకు తెలంగాణ యూనివర్సిటీకి కొత్త వీసీ రానున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఇంచార్జి వీసీని సన్మానం చేస్తామని శాలువ తీసుకురాగా సమస్య పరిష్కారం అయిన తర్వాతే సన్మానాలు చేసుకుంటానని చెప్పగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారితో సన్మానం చేసుకొని సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు.

సారంగాపూర్ బీఈడీ కళాశాలకు ప్రహరీ నిర్మించాలి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సారంగపూర్ బీఈడీ కళాశాల చుట్టూ యూనివర్సిటీ భూములు ఆక్రమణకు గురికాకుండా ప్రహరిగోడ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్‌లకు ఇంచార్జి వీసీ బుర్ర వెంకటేశం వివరించారు. ఆడిటోరియం నిర్మించేందుకు కావాల్సిన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆయన వెంట రిజిస్ట్రార్ యాదగిరి, ప్రొఫెసర్లు చంద్రశేఖర్, నాగరాజు, మహేందర్, విద్యార్థి సంఘ నాయకులు, తదితరులు ఉన్నారు.

- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఇన్‌చార్జి వీసీ

కోనాసముందర్ సొసైటీ నిధులపై విచారణ జరిపిస్తాం

● బాధ్యులను శిక్షించి రైతులకు న్యాయంజరిగేల చూస్తాం ● టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్

కమ్మర్‌పల్లి, మార్చి 24: మండంలోని కోనాసముందర్ సొసైటీలో సుమారు కోటి రూపాయల అవినీతిపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకుంటు సొసైటీ పరిధి గ్రామాల రైతులకు తగు న్యాయం జరిగేలా చూస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం కమ్మర్‌పల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చేస్తూ ఈ విషయమై జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణరావును కలిసి ఫిర్యాదుచేస్తూ విచారణ కోరనున్నట్లు తెలిపారు. గత నాలుగేళ్ల పాలన కాలంలో సొసైటీలో సీఈవో రాజేశ్వర్ సుమారు కోటి రూపాయల అవినీతికి పాల్పడినట్లు సొసైటీ పరిధి గ్రామాల రైతులు ఆరోపిస్తూ లెక్కలు చెప్పాలని నిలదీస్తే తమకేమి తెలవదని చైర్మన్ సామ బాపురెడ్డి, పాలకవర్గ సభ్యులు చేతులు దులుపుకోవడం విడ్డూరమన్నారు.రైతులకు అందించే ఎరు వులు కమిషన్ రూ.60లక్షలు, కొనుగోలు కేంద్రాల కమిషన్ రూ. 20లక్షల వరకు నిధుల లెక్కలు చెప్పలేక పొంతనలేని సమాధానాలు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. చివరికి రైతులు సొసైటీ చైర్మన్, వైస్, చైర్మన్, పాలకవర్గ సభ్యుల సమక్షంలో సొసైటీకి తాళంవేసిన దుస్థికి చేరడం అహ్యాస్పదమన్నారు. బాల్కొండ నియోజికవర్గంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకార సంఘాలను అవినీతి మయంగా మార్చేశారని, అవి నీతి పరులను పెట్టి పోషిస్తున్నారని ఆరోపించారు. అవినీతి పరులను కాంగ్రెస్ ప్రభుత్వం వదిలే ప్రసక్తి లేదని రైతుల డబ్బ్యా స్వాహాచేసినవారిపై విచారణ జరిపించి కఠినంగా శిక్షించేలా, వారినుంచి రైతులసొత్తు రికవరీ జరింపించేలా చూస్తామని అన్నా రు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్య క్షుడు సుంకెటరవి, పడిగెల ప్రవీణ్ పాలెపు నర్సయ్య, జిల్లా నాయకులు తక్కూరి దేవేందర్, బుచ్చిమల్లయ్య, గంగారెడ్డి, ప్రసాద్, కోనాసముందర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సై హరిబాబును వెంటనే సస్పెండ్ చేయాలి

భీమ్‌గల్ రూరల్, మార్చి24: భీమ్‌గల్ పట్టణ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పర్సనవీన్‌పై ఈ నెల 18 వ తేదీన భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో గల్లా పట్టుకొని రూంలోకి తీసుకెళ్లి చేయిచేసుకున్నాడని తన ఇష్టం వచ్చినట్లు దురుసుగా భీమ్‌గల్ ఎస్సై హరిబాబు ప్రవర్తించడాని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కన్నె సురేందర్ మాట్లాడుతూ పర్స నవీన్‌పై ఎస్సై ప్రవర్తించిన తీరు ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కళ్లకు కట్టేలా వుందన్నారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వెళితే వారికి న్యాయం జరగదని అన్నారు. ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎటువంటి చర్య ఎస్సైపై తీసుకోలేదని అన్నారు. పర్స నవీన్ కు న్యాయం జరిగే వరకు పోరాడుతామని బీఆర్ఎస్ నాయకులు శర్మనాయక్ అన్నారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు

మద్యం దుకాణాల మూసివేత

నవీపేట,మార్చి24: మండలంలో ఆదివారం సాయంత్రం నుంచి మద్యం దుకాణాలను మూసి వేయడం జరిగిందని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. నిజామాబాద్ సీఐ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలను ఆదివారం సాయంత్రం నుండి మంగళవారం ఉదయం 6గంటల వరకు దుకాణాలను మూసి ఉంచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. హోలీ పండుగను పురస్కరించుకుని ఎటువంటి గొడవలు కాకుండా ముందు జాగ్రత్తగా ఈ దుకాణాలను మూసి ఉంచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



బుర్ర వెంకటేశంకు టీయూలో పుష్పగుచ్ఛం అందజేస్తున్న రిజిస్ట్రార్ యాదగిరి

'యూనివర్సిటీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి '

డిచ్‌పల్లి, మార్చి24: తెలంగాణ విశ్వవిద్యాలయం శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని ఇంచార్జి వీసీ బుర్ర వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. ఏబీవీపీ టీయూ నాయకులు మాట్లాడుతూ నూతన గర్ల్స్ హాస్టల్ నిర్మించాలని విద్యార్థినిలకు సరిపోవడం లేదని యూనివర్సిటీ ఆడిటోరియం నిర్మించాలని, స్పోర్ట్స్ గ్రౌండ్‌ను, క్రీడావస్తువులను అందుబాటులోకి తేవాలని అన్నారు. నూతన కోర్సులు ఇంజనీరింగ్ విద్యను అందించి విద్యార్థులకు న్యాయం చేయాలని పరీక్షా ఫలితాలను త్వరగా అందించాలని, కొత్త డాక్టర్‌ను నియమించాలని నూతన అంబులెన్స్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. యూనివర్సిటీలో వీసీ రవీంద్రగుప్త చేసిన అవినీతిలో భాగస్వాములైన అవినీతి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు సాయికుమార్, అమృత్, పావని, కృష్ణ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలో ఛాంపియన్‌గా జిల్లా జట్టు

సుభాష్‌నగర్, మార్చి 24:రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలో జిల్లా బాలుర జట్టు ఛాంపియన్‌గా నిలిచినట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌లు తెలిపారు. ఈనెల 23, 24 తేదీలలో యాదాద్రి బువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన పోటీలో మెదక్ జట్టుపై ఫైనల్ పోటీలో 4-0 పరుగుల తేడాతో గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో బెస్ట్ పిక్చర్‌గా బానోత్ చందు ప్రత్యేక బహుమతి అందుకున్నారు. జిల్లా జట్లకు కోచ్ మేనేజర్లుగా మార్కంటి గంగామోహన్, నరేష్‌లు వ్యవహరించారు. జిల్లా జట్టు ఛాంపియన్‌గా నిలవడం పట్ల పలు క్రీడాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

తాళం వేసిన ఇంట్లో చోరీ

రుద్రూరు, మార్చి 24: తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరి గిన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం రుద్రూరు మండల కేంద్రంలోని ఎల్లమ్మ మందిరం సమీపంలో గల కటికే జలోజి ఇంట్లో ఇంటి తాళం పగులగొట్టి గుర్తు తెలి యని వ్యక్తులు చోరీకి పాల్పడ్డట్లు తెలిపారు. ఈ చోరి ఘ టనలో దాదాపుగా రూ.50 వేల విలువ గల వెండి, ఇత్తడి తదితర సామగ్రి చోరీ జరిగి నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఇంటి యజమాని జలోజి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

గ్రామాల్లో హోలీ సంబరాలు

మోర్తాడ్, మార్చి24: మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో హోలీ సంబరాలు యువకులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండలంలోని మోర్తాడ్, శెట్‌పల్లి, తిమ్మాపూర్, పాలెం, దొన్‌పాల్, ఇతర గ్రామాలలో యువకులు పెద్దలు ఒకరినోకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. యువజన సంఘాలు, యువకులు వీదుల్లో తిరుగుతూ తోటి స్నేహితులకు రంగులు చల్లుతూ, డీజేలు పెట్టుకొని నృత్యాలు చేస్తూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.

మాయమాటలు చెప్పి లక్ష నొక్కేసారు

● కిరాణా షాపు ఓనర్‌కు సైబర్ వల

నిజామాబాద్‌అర్బన్, మార్చి 24: నగరంలోని పెద్దబజార్‌లో గల ఓకిరాణా షాపు ఓనర్‌ను సైబర్ నేరగాళ్లు మాయమాటలు చెప్పి లక్ష నొక్కేసిన ఘటన ఆదివారం వెలుగుచూసింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఉద్యోగిని అని చెప్పి కరెంట్ అకౌంట్‌తో క్యూఆర్ కోడ్ అప్‌డేట్ చేయాలని ఆధార్, పాన్‌కార్డులను తీసుకొని యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తానని నమ్మించి కిరాణాషాపు ఓనర్ గిరాకీలో బిజీగా ఉండటంతో ఆయన ఫోన్‌తో పాటు సైబర్ నేరగాడు పరారీ అయ్యాడు. కొద్ది సేపటి తర్వాత బ్యాంక్ ఖాతా నుంచి లక్ష రూపాయలు మాయమైనట్లు గుర్తించిన షాపు యజమాని రాజ్‌కుమార్ రెండవ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వెల్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

డొంకేశ్వర్, మార్చి24: అన్ని కులాలను కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే వెల్మ కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేసినట్లయితే వెనుకబడిన వెల్మ కులస్థులకు లబ్ధి చెందుతారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలపతిరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 90శాతం వెల్మ కులస్థులు వ్యవసాయం మీద ఆధారపడి పని చేస్తున్నారని, ఆర్థికంగా బాగోలేక మామూలు చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవిస్తున్నారని అన్ని కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టుగానే వెల్మ కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆరిధకంగా వెనుకబడిన వెల్మలకు న్యాయం జరిగేల చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణను

విద్యార్థులు సిద్ధం చేసుకోవాలి



మాట్లాడుతున్న అధ్యాపకుడు ఉప్పాల శ్రీనివాస్

ఆర్మూర్‌రూరల్, మార్చి24: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్దం చేసుకోవాలని వృక్షశాస్త్ర అధ్యాపకుడు, డిగ్రీ కళాశాల అధ్యాపక పోస్టుల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఉప్పాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో భార్గవి విద్యానికేతన్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలను చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. విద్యా భివృద్ధికి కృషి చేస్తున్న గురువు ప్రాముఖ్యత వేల కట్టలేనిదన్నారు. విద్యార్థి నిలోని నైపుణ్యాలను వెలికితీసి ఉత్తముడిగా తీర్చిదిద్దాడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదన్నారు. ప్రతీ విద్యార్థి ఉపాధ్యాయులు బోదించిన అం శాలను జీవితంలో అలవర్చుకుంటే ఉన్నత స్థానంలో నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పట్వారి గోపికృష్ణ, కార్యదర్శి తులసీ పట్వారి, పాఠశాల ప్రిన్సిపాల్ పట్వారి ప్రగతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి సిద్ధమైన వస్తువులనే వినియోగించాలి



మట్టి స్నానం చేస్తున్న యోగా సాధకులు

రుద్రూరు, మార్చి 24 : ప్రకృతి సిద్ధమైన వస్తువులు వినియోగిస్తే రోగాలు దూరమవు తాయని యోగా యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి డాక్టర్ విశ్వనాథ్ మహాజన్ పేర్కొన్నారు. రుద్రూరు చెరువు సమీపంలోని ప్రకృతి వనంలో ఆదివారం పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో మట్టి స్నానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ వేసవిలో వేడి నుంచి ఉపశమనం, చర్మ రోగాల నివారణ, బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, గుండెపోటు, వివిధ రోగాల వైరస్‌ల నివారణ కొరకు ఔషధమూలికలతో మట్టిస్నానం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ సభ్యులు శ్రీనివాస్, ఆనంద్, సతీష్‌గౌడ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మన సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం



క్షత్రియ పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఆర్మూర్‌రూరల్, మార్చి24: మన సంస్కృతి, సాంప్రదాయలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర బౌదిక్ సహ ప్రముఖ్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ ఎన్‌వీ.శివకుమార్ అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రీయ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల కళా మహోత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన భారతంలో ప్రతీ గ్రామంలో ఒక గురుకులం ఉండేదని, లార్డ్ మెకాలే ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం వల్ల మన గురుకుల వ్యవస్థాను నాశనం చేశారని ఆయన విమర్శించారు. భారతదేశం ప్రపంచానికి జ్ఞానం అందించి విశ్వగురువు స్థానం పొందిందని పేర్కొన్నారు. చదువు మనిషిలో మానవత్వం నింపిందని, దైవత్వం వైపు తీసుకువెళ్లాలని తల్లిఒడి, చదువుబడి, దేవాలయం ఈ మూడు కేంద్రాలు మనిషిని ఉన్నతవంతునిగా తీర్చిదిద్దుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి.ఈకార్యక్రమంలో క్షత్రీయ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్, అల్జాపూర్ గంగాధర్, వైస్‌చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్‌లు వీరేంద్ర, అక్షయ్, పరిక్షిత్,ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణస్వామి, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ్‌పల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

జక్రాన్‌పల్లి, మార్చి24: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలో ఆర్మూర్ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతుంది. ఆదివారం గ్రామంలో బాలికల విద్య, బాల్య వివాహల నిర్మూలనపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి పి.చైతన్యశాంతి, ప్రోగ్రాం సభ్యురాలు ఉమదీపిక, ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



బ్రాహ్మణ్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



షబ్బీర్‌అలీకి వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీబీపేటలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు వినతి

బీబీపేట, మార్చి 24:మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్, పశు వైద్యశాలకు సొంత భవనం ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీకి బీబీపేట మండల అధ్యక్షుడు సుతారి రమేష్ వినతిపత్రం అందించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు ఐదుగురు షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, సలీం, పాత రాజు, సిద్ధి రాములు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నిజాంసాగర్ నీటి విడుదల

నిజాంసాగర్, మార్చి 24: నిజాంసాగర్ ఆయకట్టు కింద పంటల కోసం ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు నీటిని విడుదల చేస్తామని నీటి పారుదల శాఖాధికారులు తెలిపారు. ప్రాజెక్టులో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

రేపు బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశం

నిజాంసాగర్, మార్చి 24: మంగళవారం జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తెలిపారు. జుక్కల్ మండల కేంద్రంలోని లక్ష్మీ కల్యాణ మండపంలో 26న మధ్యాహ్నం నిర్వహించే సమావేశానికి నాయకులు హరీశ్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ దఫెదార్ శోభ, పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌లు వస్తున్నారన్నారు. జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు భారీగా తరలి రావాలన్నారు.

బాన్సువాడ టౌన్: మంగళవారం పట్టణ శివారులోని ఎస్‌ఎంబీ ఫంక్షన్ హాలులో బాన్సువాడ పార్లమెంటరీ పరిధిలోని బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు డీసీసీబీ మాజీ చైర్మెన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్‌రెడ్డి తెలిపారు. మాజీ శాసనసభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌లు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.



భక్తులతో మాట్లాడుతున్న స్వామీజీ

హనుమాన్ దీక్షను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి

మద్నూర్, మార్చి 24: హనుమాన్ దీక్షను తీసుకున్న స్వాములు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని తోగుట పీఠాధిపతి స్వామి మాధవానంద అన్నారు. మండలంలోని సలాబత్‌పూర్ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ స్వాములనుద్దేశించి మాట్లాడారు. ప్రతీ యేడాది వేసవి కాలంలో హనుమాన్ దీక్ష తీసుకున్న వారు అభివృద్ధి చెందుతారన్నారు. దీక్ష తీసుకున్న వారికి ఆశీర్వాదం అందజేశారు.



పండ్లు అందజేస్తున్న మైనార్టీ యువకులు

హనుమాన్ స్వాములకు పండ్ల పంపిణీ

మద్నూర్, మార్చి 24: మండలంలోని శేఖాపూర్ గేటు వద్ద మైనార్టీలు హనుమాన్ స్వాములకు పండ్లను పంపిణీ చేశారు. జుక్కల్ మండలం కెంరాజ్ కల్లాలి నుంచి మద్నూర్ మండలం సలాబత్‌పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి పాదయాత్రగా వస్తున్న స్వాములకు కాంగ్రెస్ యువ నాయకులు అజీం పటేల్ ఆధ్వర్యంలో అల్పాహారం కింద పండ్లను పంపిణీ చేశారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పడానికి మైనార్టీ సోదరులు హిందు, ముస్లింలు భాయి భాయిగా కొనసాగాలన్నారు. మాజీ సర్పంచ్ రవేష్‌దేశాయి హనుమాన్‌స్వాములకు పండ్లను పంపిణీ చేసిన మైనార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా హోలీ సంబరాలు

బాన్సువాడ టౌన్, మార్చి 24: పాత బాన్సువాడ ప్రజలు ఆదివారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్ద అంతా కలిసి ఒకరికొకరు రంగులు పూసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు డీజే పాటలపై స్టెప్పులేస్తూ సరదాసరదాగా గడిపారు.

బీర్కూర్: మండలంలోని కిష్టాపూర్, బరంగేడ్గి గ్రామాల్లో ఆదివారం ప్రజలు హోలీ సంబరాలను ఆనందోత్సావాల మధ్య జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని, స్వీట్లు పంచిపెడుతూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇదిలా ఉండగా బరంగేడ్గి గ్రామంలో బీజేపీ శాఖ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని పిల్లలందరికీ రంగులు అందజేసి హోలీ సంబరాలు నిర్వహించారు. అనంతరం హోలీ పండుగ ప్రాముఖ్యత గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. హోలీ పండుగలో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఉట్టి కొట్టిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్, ఓబీసీ జిల్లా నాయకులు లక్కపల్లి రాజు, గ్రామ యువత సాయిరామ్, నవీన్, లక్ష్మీనారాయణ, సాయికిరణ్, శ్రీకాంత్, గంగాప్రసాద్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ (మహ్మద్‌నగర్): మహ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి తదితర గ్రామాల్లో ఆదివారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరోజు ముందు రాత్రి కామ దహనం నిర్వహించి, ఆదివారం ఉదయం నుంచే చిన్నారులు, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాల్లో మునిగితేలారు.

మాచారెడ్డి: మండలంలోని ఆయా గ్రామాల్లో హోలీ సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాత్రి కామదహనం చేసి సంబరాలను ప్రారంభించారు. రంగులు చల్లుకుంటూ చిన్నపెద్ద తేడా లేకుండా వేడుకలలో పాల్గొన్నారు.

గాంధారి: బంజారాలు సేవాలాల్ మందిర ప్రాంగణంలో అట్టహాసంగా నిర్వహించినట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచే ఆయా తండాల నాయక్‌కార్బరి, జడ్పీటీసీ శంకర్‌నాయక్, ఎంపీపీ రాధ బలరాంనాయక్‌లు వేడుకలను ప్రారంభించారు. తమ కుల దైవాలైన సంత్ సేవాలాల్ మహరాజ్‌ను స్మరిస్తూ పాటలు పాడారు.



పాత బాన్సువాడలో హోలీ సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు

రామారెడ్డి: మండలంలో పలుచోట్ల కామదహనం చేశారు. ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ అంగరంగవైభవంగా వేడుకలు జరుపుకున్నారు. వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, రైతులు తదితరులు ఆనందోత్సావాల మధ్య పండుగ జరుపుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది.

బీబీపేట: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పిల్లలు, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. క్యాలెండర్‌లలో సోమవారం హోలీ పండుగ ఉన్నప్పటికీ పలుచోట్ల పెద్దఎత్తున ఆదివారం రోజే పండుగను జరుపుకున్నారు.

ఇసుక తరలింపునకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

● నిర్మాణ రంగానికి ఊపిరి

బీర్కూర్, మార్చి 24: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసింది. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. దీంతో ఇసుక కొరత తీవ్రంగా నెలకొంది. ఎక్కడికక్కడ ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నిర్మాణ రంగం కుదేలు అయింది. ఇసుక కొరతతో నిర్మాణ పనులు నిలిచిపోవడంతో కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ ప్రజల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందాయి. ఈ మేరకు ప్రభుత్వం ఇసుక తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో నిర్మాణ రంగానికి ప్రభుత్వం ఊపిరి పోసినట్లు అయింది. ఇసుక కొరతతో గత మూడు నెలలుగా బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో మొదలైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ళకు గాని ఇసుక అవసరం ఉంది. స్థానిక అవసరాల దృష్ట్యా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం ఇసుక ఫ్రీగా అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇసుక తరలింపును అధికారులు అడ్డుకోవద్దని సూచించింది. 1, 2, 3 కేటాగిరిల్లో రీచ్‌ల నుంచి ఇసుక తరలించుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రభుత్వం ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వడంతో బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల్లో నిర్మాణ పనులు జోరందుకునే అవకాశాలు ఉన్నాయి.



ఇసుక కొరతతో అర్ధాంతరంగా నిలిచిన ఇంటి నిర్మాణ పనులు

కారు బోల్తా.. ఒకరి మృతి

పెద్ద కొడప్‌గల్, మార్చి 24: మండలంలోని చిన్న తక్కడ్‌పల్లి గ్రామ శివారు 161 జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి కారు బోల్తాపడి ఒకరు మృతి చెందిన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. బిచ్కుంద గ్రామానికి చెందిన చైతన్ ఇటీవలే కొత్త కారును కొనుగోలు చేశారు. కొత్త కారులో బయటకు వెళ్దామని తన స్నేహితుడు సుదీర్ ఇంటికి వెళ్లి సుదీర్‌తో కలిసి కొత్త కారులో బిచ్కుంద నుంచి పెద్ద కొడప్‌గల్ వైపు బయలు దేరారు. తిరుగు ప్రయాణంలో పెద్ద కొడప్‌గల్ వైపు నుంచి బిచ్కుంద వెళ్తుండగా చిన్న తక్కడ్‌పల్లి గ్రామ శివారులోకి రాగానే కారు అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో క్షతగాత్రులను బాన్సువాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సుదీర్ మృతి చెందినట్లు ఎస్‌ఐ కోనారెడ్డి తెలిపారు. మృతుడి భార్య రేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

జహీరాబాద్ ఎంపీగా అనిల్‌కుమార్‌ను గెలిపించుకుంటాం

● మున్నూరు కాపు సంఘం

భిక్కనూరు, మార్చి 24: జహీరాబాద్ ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించుకుంటామని భిక్కనూరు మండలంలోని జంగంపల్లి మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు అన్నారు. ఆదివారం గ్రామంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. అన్నివిధాలుగా అర్హుడైన అనిల్‌కుమార్‌కు ప్రజలు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ABR/DISPUTE No. 264 of 2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt Ltd., Nizamabad Br. ...Disputant
AND
MR. GONE PEERAIAH and Others ...Opponents

To NOTICE

OPP-3: 3) Balajee S/o Hanmanth, aged about 35 Yrs, Occ: S.G.Teacher, MPPS Reshegaon, Mdl. Madnoor, Dist. Kamareddy, R/o H.No.2-67, Vill: Mogha, Mdl. Madnoor, Dist. Kamareddy.

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on 03-04-2024, for your appearance. On that day you have to appear in person at 11=00 a.m. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NIZAMABAD.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ABR/DISPUTE No. 266 of 2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt Ltd., Nizamabad Br. ...Disputant
AND
MR. WAGHMARE HANMANTH and Others ...Opponents

To NOTICE

OPP-2: 2) Jarpla Ramulu, S/o J. Govind, aged about 43 Yrs, Occ: Gazeeted Head Master, O/o ZPHS Sultanpet, Mdl. Madnoor, Dist. Kamareddy, R/o H.No.2-74, Vill: Sangam, Mdl. Birkur, Dist. Kamareddy.
OPP-7: 7) Gone Peeraiah, S/o G. Eraiah, aged about 37 Yrs, Occ: S.G.Teacher, O/o MPPS Chelka Thanda, Mdl. Varni, Dist. Nizamabad, R/o H.No.15-80, Nr. Bus Stand,Mdl: Bichkunda, Dist. Kamareddy.
OPP-8: 8) Waghmare Jairam, S/o W.Kamaiah, aged about 74 Yrs, Occ: Agrl. Land, R/o H.No.1-72/4, Marepally, Mdl: Madnoor, Dist. Kamareddy

Take Notice that the above Dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on 03-04-2024, for your appearance. On that day you have to appear in person at 11=00 a.m. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NIZAMABAD.

బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బీజేపీలో పలువురి చేరిక



బీజేపీలో చేరుతున్న పలువురు నాయకులు

మద్నూర్, మార్చి 24: కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పలువురు యువకులు కమలం వైపు అడుగులు వేస్తున్నారు. మద్నూర్ మండలం పెద్ద ఎక్లారా గ్రామంలో పలువురు యువకులు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బీజేపీ మండల అధ్యక్షుడు తుకారాం ఆధ్వర్యంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పండిత్ రావు పటేల్ తదితరులు హైదరాబాద్‌లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీలో చేరినట్లు తెలిపారు. అనంతరం బీబీ పాటిల్ మాట్లాడుతూ.. జహీరాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేసి పీఎం నరేంద్ర మోదీకి గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. జాతీయ రహదారితో పాటు పలు అభివృద్ధి పనులు జరిగినట్లు ఆయన గుర్తు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ, పీఏసీఎస్ డైరెక్టర్లు

లింగంపేట, మార్చి 24: మండలంలో బీఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయిపోయింది. ఎంపీపీ గరీబున్నీ సానయాంతో పాటు పీఏసీఎస్ డైరెక్టర్లు, ఇతర సీనియర్ నాయ కులు మదన్‌మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత 20సంవత్సరాలుగా బీఆర్‌ఎస్‌కు ఎదురులేకుండా ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలతో పాటు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గెలుపుకు క్రియాశీలకంగా ఉన్న లింగంపేట మండలంలో బీఆర్‌ఎస్‌పార్టీ నుంచి నాయకులు కాంగ్రెస్, బీజేపీలలో చేరుతుండడంతో బీఆర్‌ఎస్‌పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. ఉద్యమ కాలం నుంచి లింగంపేట మండలం బీఆర్‌ఎస్ (టీఆర్‌ఎస్)కు పట్టుకొమ్మగా ఉంది. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఓటమితో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే జెడ్పీటీసీ శ్రీలతతో పాటు పలువురు ఎంపీటీసీలు మాజి సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరగా ఆదివారం ఎంపీపీ గరీబున్నీసాతో పాటు డైరెక్టర్లు అట్టెం శ్రీను, రామ లింగం, సత్యం, తో పాటు అయ్యపల్లి మాజి సర్పంచ్, అయ్యపల్లి, శెట్పల్లి గ్రామాల బీఆర్‌ఎస్ గామకమిటీల అధ్యక్షులు మదన్‌మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్ మాట్లాడుతూ జహిరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపునకు ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి అత్యధికంగా ఓట్లు సాధిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, నాయకులు సుప్పాల రాజు, నగేష్, సాయికుమార్ ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపీపీ గరీబున్నీసా

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Dasari Gopi S/o Dasari Yadagiri Age 49 Yrs, Occ: Business, R/o H.No.8-5/1, Lingampet (V), Lingampet (M), Kamareddy district mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That Open Plot comprised under Sy.No. 11, admeasuring 192 Sq.Yds situated near to H.No. 2-33/11, Lingampet Village of Lingampet Mandal, Kamareddy ((Dist) within the limits of Grampanchayat Lingampet, under the jurisdiction of Regn.Sub Dist Yellareddy, Regn. Dist. Nizamabad (Subject matter to the Regd. Gift Deed Doct No. 2414/2017 Dtd. 23.10.2017 SRO Yellareddy)

Bounded as below
North: Open Plot of D.Srishailam, **South:** Land of M.Krishnamurthy, **East:** PRO Road, **West** : Open Plot of D.Manjula

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Mohammed Akram Mohiuddin S/o Mohammed Badroddin Saleem, Age 49 Yrs, Occ: Business, R/o H.No. 5-3-678, Vidyanagar, Kamareddy Town and District mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That Open land lies in Sy.No. 420/2/3A/2 revised Sy Number and its corresponding Old Sy No. 420/2/3A (As per NALA Proc.Sy No. is 420/2/3A/2) admeasuring in North to South 40.0 fts and in East to West Northern Side 27-6 feet, Southern side 27-0 feet and the total area of which 1089.0 Sq.feet equal to 121.0 Sq.Yds equivalent to 101.1 Sq.Mtrs situated at Lingapur, Kamareddy Town and Mandal, Kamareddy Dist, within the limits of Municipality Kamareddy, under the jurisdiction of Regn.sub Dist Kamareddy, Dis. Regn. Nizamabad (Subject matter of the Regd.Gift (Settlement) Deed Doct No. 352/2024 Dtd. 18.01.2024 SRO Kamareddy)

Bounded as below
North: Open land of Yellaiah, **South:** Open land of Anjaiah, **East:** Nizamsagar Road, **West** : Open land of Amreen

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Sheelam Jeevan Reddy S/o Narayana Reddy, Age 48 Yrs, Occ: Business, R/o H.No. 1-16, Ramayampet (V& M), Medak District mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That Open Place comprised under Sy No. 79/sa admeasuring East to West 80 fts, North to South 9.65 fts total measuring 760 Sq.fts equal to 84.44 Sq.Yds or 71.07 Sq.Mtrs situated in Ward No.16, Ramayampet town and mandal, Medak District, within the limits of Municipality, Ramayampet, under the jurisdiction of Regn. Sub Dist Ramayampet (Subject matter of the Regd. Gift Settlement Deed Doct No. 965/2004 Dtd. 05.05.2004

Bounded as below (Within one boundary)
East: 12 fts wide way of Bagareddy, **West:** National Highway Road No.7, **North:** Agriculture land of Donor, **South** : Agriculture land of Donor,

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

బీబీపేట, మార్చి 24: మండలంలోని బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రభుత్వ సలహదారుడు షబ్బీర్‌అలీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మండల జనరల్ సెక్రటరీ దోమల సిద్దిరాములు, రైతుసమన్వయ కమిటి అధ్యక్షుడు మీసాలసత్తయ్య, బీబీపేట పట్టణ బీఆర్‌ఎస్ కార్యదర్శి ఎల్లం, బాలయ్యలు ఉన్నారు.

బీజేపీ గూటికి బీఆర్‌ఎస్ రాష్ట్ర సెన్సార్ బోర్డు సభ్యుడు

లింగంపేట, మార్చి 24: మండలం సూరాయిపల్లికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సెన్సార్ బోర్డు సభ్యుడు రామకృష్ణ ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై బీజేపీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

బీజేపీలో చేరిన అతిమాముల రామకృష్ణ

కామారెడ్డిటౌన్, మార్చి 24: జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ప్రధాన అనుచరుడు అతిమాముల రామకృష్ణ గుప్తా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. గత పదేళ్లుగా ఎంపీ బీబీ పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషిచేస్తానని తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to **G. Kiran Rao** S/o. Venkatarama Rao, Age 41 Yrs, Occ: Business, R/o. H.No.2-37, Lingampet (V), Gambhiraopet (M), Rajanna Siricilla (Dist.) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No.36 lies in Sy.No.454 vide GPLP No. 10/2007 admeasuring North to South 27.0 Feet and East to West 50. Feet the total area of which 1350.00 Sq.fts or say 150.00 Sq.Yds equivalent to 125.4 Sq.Mtrs situated at Adloor Village of Kamareddy Mandal, Kamareddy District, now merged in Municipality Kamareddy (Subject matter of the Regd. Sale Deed Doct No. 6446/2012 Dtd.11.09.2012 SRO Kamareddy)

Bounded by: North : Open Plot No.37, **South** : Open Plot No.35, **East:** Open Plot No.30, **West** : 24 feet wide road.

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Musku Bhoopal S/o Laxma Reddy, Occ: Business, R/o H.No. 1-13-177, High School Road, Indiranagar Colony, Kamareddy town, Kamareddy district mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Open place comprised under Sy No.161/7 (Before NALA) 161/7B (After NALA) admeasuring total area Ac.0.14 1/2 gts (Out of total extent of Ac.0.28 gts) equal to 1754.5 Sq.Yds situated at Tekriyal village of Kamareddy Mandal, Kamareddy District, under the jurisdiction of Regn. Sub Dist.Kamareddy and Regn. Dist. Nizamabad (Subject matter to the Regd. Sale Deed Doct No. 1401/2016 Dtd. 10.02.2016 SRO Kamareddy)

Bounded as below
North: Agril land of D.Swamy, **South:** Agril land of Ch.Lachavva, **East:** Agril land of Seenaiah Panthulu **West** : Panadhi

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Chapuri Sravanthi W/o Vijay Kumar, Occ: Business, R/o H.No. 15-33/1, Bhiknoor (V&M), Kamareddy district mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Middle Portion of open Plot No.6 lies in sy Nos.264/3,266, 270/1e & 270/3/a vide L.P.No. 163/2017/HRO/H1, admeasuring North to South 21'-6" feet and East to West 50'-0" feet, the total area of which 1080.0 Sq.feet equal to 120.0 Sq.Yards, equivalent to 100.3 Sq.Mtrs situated at Baswapur Village, Bhiknoor Mandal, Kamareddy Dist, within the limits of Gram Panchayat Baswapur, under the jurisdiction of Regn. Sub Dist Domakonda and Regn. Dist. Nizamabad (Subject matter to the Regd. Sale Deed Doct.No. 1824/2022 Dtd. 25.06.2022 SRO Domakonda)

Bounded as below
North: Northern portion of Open Plot No.6, **South:** Southern portion of Open Plot No.6, **East:** 33 feet wide road, **West** : Open Plot No.5

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Sangannagari Bhaskar Goud S/o Raja Goud, Occ: Business, R/o H.No. 2-61, Lingampet (V), Lingampet (M), Kamareddy district mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Open place comprised under Sy.No. 30 admeasuring total area Ac.0.06 gts equal to 726 Sq.Yds situated at Lingampet (V), Lingampet (M),Kamareddy (Dist), within the limits of Gram Panchayat Lingampet, under the jurisdiction of Regn. Sub Dist. Yellareddy and Regn. Dist Nizamabad (Subject matter to the Regd. Gift Deed Doct No. 4889/2009 Dtd. 15.12.2009 SRO Yellareddy)

Bounded as below
East: Land of Mothe Laxmaiah, **West:** G.P.Road, **North:** 18 feet road, **South** : Open land of Baride Raju & Raghvachari temple

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

మనస్థాపంతో ఒకరి ఆత్మహత్య

గాంధారి, మార్చి 24: మండల కేంద్రంలోని ఇంద్రానగర్‌కు చెందిన కాలి ప్రశాంత్(35) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాగుడుకు బానిసై వివిధ రకాల క్రిమినల్ కేసుల్లో ఉండడంతో పాటు కుటుంబానికి దూరంగా ఉంటూ వస్తున్నాడు. ఆదివారం ఉదయం ఎల్లమ్మ గుడి వద్ద గల చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ వివరించారు. మృతుడి భార్య హరిజన్ సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

చెరువులో పడి ఒకరి మృతి

నాగిరెడ్డిపేట, మార్చి 24: మండలంలోని గోపాల్‌పేట గ్రామానికి చెందిన జుకంటి రాజు(34) గేదెలు మేపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి నీట మునిగి మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై రాజు తెలిపిన ప్రకారం.. గోపాల్‌పేట గ్రామానికి చెందిన జుకంటి రాజు అనే వ్యక్తి శనివారం ఉదయం కూలి పని నిమిత్తం గోపాల్‌పేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గేదెలను మేతకు మేపేందుకు తీసుకెళ్లగా నాగిరెడ్డిపేట గ్రామ శివారులోని జగ్గ చెరువులో గేదెలు నీళ్లలోకి దిగి ఒడ్డుకు రాకపోవడంతో గేదెలను ఒడ్డుకు చేర్చేందుకు రాజు నీళ్లలోకి దిగడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. ఆదివారం రాజు మృతదేహం చెరువులో లభ్యమైందన్నారు. మృతుడి తల్లి జూకంటి దుర్గవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- రజాకార్
శాంతి	- ప్రేమలు
ప్రియా 70	- భీమా
ప్రియా 35	- ఓ భీం బూష్

బాన్సువాడ

మహేశ్వరి	- ఓం భీం బుష్
వెంకటేశ్వర	- రజాకార్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

